www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -155 శనివారం 19 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పన్నుల వసూళ్లలో భారీ జోరు..

రూ.12.12 లక్షల కోట్లు దాటిన ఆదాయం!

నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 13 శాతం పెరుగుదల

స్థూల పన్ను వసూళ్లు రూ.14.3 లక్షల కోట్లు

కార్పొరేట్ పన్నులో 19.48 శాతం వృద్ధి

ఎస్‌టీటీ వసూళ్లలో 53 శాతం పెరుగుదల

అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరుగుదల

ద్రవ్యలోటు లక్ష్యంలో 26.8 శాతం నమోదు

2లో.



## 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా'



టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు -ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

**ఢిల్లీ : సెప్టెంబర్ 18, (ప్రజావినికిడి):**
పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని **మిగతా 2లో...**

## 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేందుకు చర్యలు

ఈ ఏడాది సాగు 18శాతం తగ్గింది

విద్యుత్తు డిమాండ్‌ను ఎదుర్కొంటాం

'ఉపాధి' కోసం కేంద్రం నిధులివ్వాలి: భట్టి

బీఆర్ఎస్ పాలనా వైఫల్యంతోనే

నీటి సంక్షోభం: మంత్రి ఉత్తమ్

తుమ్మిడిహెట్టి సాధనకు కేంద్రంపై ఒత్తిడి

తేవాలని బీజేపీ నాయకులకు పిలుపు

ప్రతి ఫ్యామిలీపై ఎల్‌నినో ఎఫెక్ట్: సీతక్క



# అనర్హత వేటు

దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్..





2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తింపు

స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మాసనం

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం

కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ

ఏలేటి, కౌశిక్‌రెడ్డి వేర్వేరు పిటిషన్లు

ఖైరతాబాద్ స్థానం ఖాళీగా అయినట్లు స్పష్టీకరణ

బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు శుక్రవారం హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీలో చేరడంతోపాటు కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు నిరూపితం కావడంతో దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన 23 ఏప్రిల్ 2024 నుంచి ఆయన అనర్హత అమలులోకి వస్తుందని హైకోర్టు ప్రకటించింది. 'దానం నాగేందర్ పార్టీ మారలేదు ' అంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ (పదో షెడ్యూల్ ట్రైబ్యునల్) ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు పూర్తి విరుద్ధంగా ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు స్పీకర్ తీర్పును కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.మిగతా 2లో...

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

ఏఐ స్కిల్స్ తప్పనిసరి: నారా నారా లోకేశ్

నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం

10స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం

విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి

సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



**అమరావతి : సెప్టెంబర్ 18, (ప్రజావినికిడి):**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు **మిగతా 2లో...**

## అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్న వైనం

ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో నోటీసులు



2లో.

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..

**అమరావతి : సెప్టెంబర్ 18, (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది.**మిగతా 2లో...**



## తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలి

కేంద్ర మంత్రిచౌహాన్‌ను కోరిన సీఎం రేవంత్

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకుసహకరించాలనీ విజ్ఞప్తి -ప్రపంచం చూపు.. హైదరాబాద్ వైపు

పెట్టుబడులు, విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలకు కేంద్రంగా నగరం -'వర్సిటీ'లతో చర్చలు సక్సెస్: సీఎం



**హైదరాబాద్, : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**
తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన్ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో పాటు కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి సీఎం వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్తు వినియోగం పెరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రిని సీఎం కోరగా.. కేంద్రం 2 లక్షల ఇళ్లు కేటాయించింది. దీనికి తాజాగా కృతజ్ఞతలు తెలిపిన సీఎం.. డిమాండ్ మేరకు మిగతా ఇళ్లనూ**మిగతా 2లో...**

## 22ఏ భూముల సమస్యలపై హైలెవల్ కమిటీ!

చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి

పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ



**హైదరాబాద్ : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**
తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.**మిగతా 2లో...**

## ప్రతిపక్షమే ప్రభుత్వ టార్గెట్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఫార్ములా ఈ కార్ కేసులో కోర్టుకు హాజరు

అక్టోబర్ 30కి (విచారణ వాయిదా



**హైదరాబాద్ : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్షాన్ని టార్గెట్ చేయడంపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో శుక్రవారం ఆయన నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి,**మిగతా 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పన్నుల వసూళ్లలో భారీ జోరు..

**ఢిల్లీ ?సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13 శాతం పెరిగి రూ.12.12 లక్షల కోట్లకు చేరాయి. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.ఇదే సమయంలో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగి రూ.14.3 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.48 శాతం పెరిగి సుమారు రూ.5.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను, హిందూ అవిభక్త కుటుంబాల (హెచ్‌యూఎఫ్) నుంచి వచ్చిన వసూళ్లు 6 శాతం పెరిగి రూ.6.16 లక్షల కోట్లకు పైగా చేరాయి.సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) వసూళ్లలోనూ భారీ పెరుగుదల కనిపించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 53 శాతం పెరిగి రూ.40,214 కోట్లకు చేరాయి. పన్ను రిఫండ్ల జారీ కూడా 29 శాతానికి పైగా పెరిగి రూ.2.2 లక్షల కోట్లను దాటింది.మరోవైపు సెప్టెంబర్ 17 వరకు అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరిగి రూ.5.22 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 18 శాతం పెరిగి రూ.4.16 లక్షల కోట్లుగా, నాన్-కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 9.24 శాతం పెరిగి రూ.1.06 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.ఇక ఏప్రిల్-జూలై మధ్య నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.4.55 లక్షల కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 26.8 శాతం. గత ఏడాది ఇదే కాలంలో ద్రవ్యలోటు రూ.4.7 లక్షల కోట్లు ఉండగా.. ఈసారి కొంత తగ్గింది. 2026-27లో ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

# దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..

**మొదటిపేజీ తరువాయి**

వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది.దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

# 22ఏ భూముల సమస్యలపై హైలెవల్ కమిటీ!

**మొదటిపేజీ తరువాయి**

ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు.22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది.ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

**అమరావతి : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ ఈ నెల 11వ తేదీనే నోటీసులు పంపినట్టు ఈడీ అధికారులు ఆయనకు నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తనకు నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు అంబటి తెలిపారు. దీంతో, విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఆయనకు అధికారులు స్పష్టం చేశారు. పలు వివాదాస్పద అంశాలు, చట్టపరమైన కేసుల్లో వార్తల్లో నిలిచిన ఆయనకు, ఈడీ నేరుగా సమన్లు జారీ చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గతంలోనే అంబటి రాంబాబుపై పలు పోలీస్ కేసులు నమోదు కావడంతో పాటు, ఆయన సుమారు 18 రోజుల పాటు రిమాండ్‌లో కూడా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంపై తిరుపతి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు రావాలని ఇటీవల నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# ప్రతిపక్షమే ప్రభుత్వ టార్గెట్



**మొదటిపేజీ తరువాయి**

స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా హాజరయ్యారు. తదుపరి విచారణను కోర్టు అక్టోబర్ 30కి వాయిదా వేసింది.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా ఈ రేసు హైదరాబాద్, తెలంగాణకు మంచి పేరు తీసుకొచ్చే కార్యక్రమమని చెప్పారున్న. ఎలక్ట్రిక్ వాహన రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగానే రేసును నిర్వహించామని తెలిపారు. పెట్టుబడులు తీసుకొచ్చే ప్రయత్నంపైనా విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండుసార్లు కోర్టుకు హాజరయ్యానని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని, ఎన్నిసార్లు పిలిచినా హాజరవుతానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముందుకు ఎన్నికల మ్యానిఫెస్టోను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు.'కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు కానీ, ఆ రూ.లక్ష కోట్లలో రూ.వెయ్యి కోట్లు మాకు ఇవ్వండి.. మిగిలిన రూ.99 వేల కోట్లతో రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంతో పాటు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చండి' అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ 67 ఎకరాల్లోనే ఉందని అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి చెప్పారని, గతంలో 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ అని చేసిన ఆరోపణల్లో మిగిలిన 933 ఎకరాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ ఎర్రవల్లిలో 1520 ఏండ్ల కిందట భూములు కొనుగోలు చేశారని, అప్పట్లో ఎకరం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉండేదని తెలిపారు. రూ.లక్ష కోట్ల విలువైన ఆస్తులు కొల్లగొట్టారంటూ చేస్తున్న ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు.22ఏ నిషేధిత భూముల జాబితా పేరుతో జరుగుతున్న వ్యవహారంపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇతర అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. కేటీఆర్ న్యాయవాది కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేసులో కేటీఆర్ వ్యక్తిగత హాజరు తప్పనిసరి కాకపోయినా కోర్టు గౌరవంతో స్వయంగా ఆయన హాజరైనట్టు తెలిపారు. కాగా, కేసులో ఐదో నిందితుడిగా ఉన్న కంపెనీ ప్రతినిధులకు ఇప్పటివరకు సమన్లు అందలేదు. వారికి ఈ-మెయిల్ ద్వారా సమన్లు జారీ చేయాలని ప్రాసిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ నిర్వహణీయతపై గురువారం కోర్టు రిటర్న్ చేయగా, శుక్రవారం మళ్లీ సమర్పించారు. కంపెనీ ప్రతినిధులకు ఈ-మెయిల్ ద్వారా సమన్లు పంపేందుకు కోర్టు అనుమతిస్తుందా, లేక ప్రత్యక్షంగా సమన్లు ఎలా అందజేయాలన్న దానిపై తదుపరి నిర్ణయం వెలువడాల్సి ఉంది

# 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా'

**మొదటిపేజీ తరువాయి**

ఆరోపించారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# దానంపై అనర్హత వేటు

**హైదరాబాద్ : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆయనపై అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనలను ఆయన ఉల్లంఘించారని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ 2026 మార్చి 11న పిటిషన్లను తిరస్కరించిందని పేర్కొన్నారు.స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పీకర్ నిర్ణయంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయాన్ని స్పీకర్, ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది.దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును తొలుత సెప్టెంబర్ 16న వెలువరించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

**మొదటిపేజీ తరువాయి**

అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి.

కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి**

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేందుకు చర్యలు

**హైదరాబాద్, : సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాబోయే 11-12 నెలలపాటు తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, గ్రామీణ ఉపాధిని అనుసంధానిస్తూ 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు.

అందులో భాగంగా 24 లక్షల ఇంకుడు గుంతలు, 50వేల వ్యవసాయ కుంటలు, 12వేల పర్క్యులేషన్ ట్యాంకులు, 12వేల బోరు బావుల నిర్మాణాలను చేపట్టాలని ప్రతిపాదించినట్టు చెప్పారు. శుక్రవారం శాసనసభలో ఎల్‌నినో అం శంపై జరిగిన స్వల్పకాలిక చర్చకు భట్టి సమాధానం ఇచ్చారు. తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం గణనీయంగా ఉందని.. వర్షపాతం లోటు, జలాశయాల్లోకి నీటి ప్రవాహం తగ్గడం, వ్యవసాయంపై ఒత్తిడి, విద్యుత్తు డిమాండ్ పెరుగుదల నమోదయ్యాయని తెలిపారు. ఈసారి జూన్‌లో 12 శాతం, జూలైలో ఒక శాతం, ఆగస్టులో ఏకంగా 38 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈసారి వానాకాలం సాగువిస్తీర్ణం 123.74 లక్షల ఎకరాలకు చేరిందని.. గత ఏడాది 139.29 లక్షల ఎకరాలతో పోల్చితే 18 శాతం తగ్గిందని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులతో ఉన్న నీటినే పొదుపుగా వినియోగించేలా చర్య లు చేపట్టామన్నారు. వానల్లేక జలవిద్యుత్తు ఉత్పత్తి కూడా పడిపోయిందని వివరించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచుతూ, థర్మల్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. కరువు పరిస్థితులు ఉన్న సంవత్సరాల్లో ఉపాధి హామీ పథకానికి కేంద్రం



మరింతగా నిధులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తాం: ఉత్తమ్**

వర్షాభావం ఎంతటి పరీక్ష పెట్టినా రైతాంగానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని, ఆకాశం కరుణించకపోయినా అన్నదాత ఆశలు ఎండిపోనివ్వబోమని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాసనసభలో చెప్పారు. ప్రస్తుత నీటి సంక్షోభం వెనుక ప్రకృతి ప్రతికూలతతో పాటు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగానికి జరిగిన అన్యాయం, అసంపూర్ణ పథకాలు, లోపభూయిష్ట నిర్మాణాలు కారణమని మండిపడ్డారు. రాష్ట్రంలోని చెరువుల్లో 40 శాతం చెరువులు పావువంతు మాత్రమే నిండాయని తెలిపారు.

మిషన్ భగీరథ, తాగునీరు, వేసవి అవసరాలకు నీటిని భద్రపరిచిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తామని.. ఇందుకోసం ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి కేంద్రం చొరవ తీసుకునేలా రాష్ట్ర బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకరించాలని.. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర ప్రతినిధుల బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి కృషి చే యాలన్నారు. ఇక బీజేపీ నాయకులు ఓట్ల కోసం జైశ్రీరాం నినాదాలు చేస్తారని.. వానల కోసం, ప్రజల అవసరాల కోసం పూజలు చేయరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విమర్శించారు.

**అంతటా ఎల్‌నినో ప్రభావం: మంత్రి సీతక్క**

ఎల్‌నినో కేవలం తెలంగాణ సమస్య కాదని, ప్ర పంచవ్యాప్తంగా ఈ సమస్య ఉందని.. ప్రతి కుటుంబంపై దీని ప్రభావం ఉందని మంత్రి సీతక్క చెప్పా రు. సింగూరు జలాశయంలో 75 రోజులకు సరిపడే జలాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 4 జిల్లాలు, 2,395 గ్రామాలు, 19 పట్టణ ప్రాంతాలు సింగూరు జలాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. అందువల్ల తాగునీటి అవసరాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు, ఉపాధి పనులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

**ఉపోద్ఘాతాలు కాదు.. పరిష్కార మార్గాలు చెప్పండి: మహేశ్వర్‌రెడ్డి**

మంత్రులు ఎల్‌నినోపై ఉపోద్ఘాతాలు ఇస్తే ప్రజలకు ఉపయోగం లేదని.. ఆ ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. పరిష్కారాల గురించి మాట్లాడకుండా ఎల్‌నినో చరిత్ర చెబితే ఉపయోగం ఏమిటని నిలదీశారు 27 మందితో నిపుణుల కమిటీ వేసి, ఆ కమిటీ సిఫార్సులతో రూ.802 కోట్లు కేటాయించామని చెబుతున్న ప్రభుత్వం.. ఆ నిధులను ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వానల్లేక చాలా మంది రైతులు బోరుబావులపై ఆధారపడి సాగు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వమేమో కరెంటు కోతలు పెడుతోందని విమర్శించారు. సీఎం సొంత ఊరిలోనే రైతులు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితిని ఎలా ఉందో అర్థమవుతోందన్నారు.

# తెలంగాణకు 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలి

**మొదటిపేజీ తరువాయి**

కేటాయించాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక ఎన్నారై కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌ను ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. అసెంబ్లీలోని చాంబర్‌లో సీఎంను కలిసిన అద్దంకి దయాకర్, ఝాన్సీరెడ్డిలు ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ పౌరుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ఎన్నారై కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు.

విదేశాల్లో ఉంటూ తెలంగాణ పురోభివృద్ధికి సహకరిస్తున్న ఎన్నారైలు.. ఈ రాష్ట్రంలో వారి ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించునే విషయంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తక్షణ మార్గదర్శకత్వం, సమన్వయం అందించడం, విదేశీ తెలంగాణ సంస్థలకు-రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు మధ్య బలమైన అనుసంధానాన్ని ఏర్పాటు చేయడం ఇందులో భాగమని పేర్కొన్నారు.

# ముఠా గోపాల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కాలేరు



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**
ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను యశోద ఆసుపత్రిలో మోకాలుకు శస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను పరామర్శించి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు రాజ్ కుమార్,సంతోష్ చారి,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# హాజిపల్లిలో 250 మీటర్ల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ చించేటి కుమార్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ చించేటి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ నిధులతో సుమారు 250 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామంలో



రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగడంతో పాటు,వర్షాకాలంలో రోడ్లపై ఏర్పడే బురద,గుంతల సమస్యలు తగ్గుతాయని తెలిపారు.గ్రామ అవసరాలను గుర్తించి దశలవారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని సర్పంచ్ పేర్కొన్నారు.
గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని చించేటి కుమార్ తెలిపారు. గ్రామపంచాయతీకి అందుబాటులో ఉన్న నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాతి విష్ణు గౌడ్,పాలకవర్గం వార్డు సభ్యులు ఇస్నాతి మహేందర్,చేదురుపల్లి నరేష్, సూరం పూజిత నిరంజన్,సదుల బాబు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

## జై సంతోషి నగర్ గణనాథుని పూజ లో పాల్గొన్న
## : టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నవరాత్రుల్లో భాగంగా జై సంతోష్ నగర్ లో మహిళా నాయకురాలు శాంతాబాయి యాదవ్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆ గణనాథుని ఆశీస్సులు తీసుకున్న సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని విఘ్నాలన్ని తొలగిపోయి అందరికీ మంచి చేకూరాలని ఆ గణనాథుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతాబాయి యాదవ్,వరలక్ష్మి,మంజునాథ్, శేరుబ, పాండురంగారెడ్డి, విష్ణు,అంజయ్య గౌడ్,దేవేందర్ రెడ్డి,మరాఠి లక్ష్మి, శ్రీరాములు,అరుణ్ కుమార్,రవి సుధాకర్,రవి తేజ,సాయి తరుణ్, అజయ్,వంశీ, అజయ్ సాయి,కుమార్ ,రవీందర్,సురేందర్,జస్వంత్, అక్షిత్ కుమార్,మురళి,సచిన్,స్థానిక కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాచుపల్లి బైరుని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీసుల సమీక్ష..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
గణేష్ నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని బాచుపల్లి బైరుని చెరువును కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ బాల గంగిరెడ్డి, బాచుపల్లి సీఐ దాలి నాయుడు సందర్శించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.



భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిమజ్జన ప్రాంతంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిమజ్జన సమయంలో భక్తులు పోలీసులకు సహకరించాలని, సూచించిన మార్గాల్లోనే రాకపోకలు సాగించాలని అధికారులు కోరారు.చెరువు వద్ద బారికేడ్లు దాటి నీటి దగ్గరకు వెళ్లకూడదని, చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.బాచుపల్లి ప్రజలందరికీ పోలీసుల తరఫున సురక్షితమైన, ప్రశాంతమైన, భక్తిశ్రద్ధలతో కూడిన గణేష్ నిమజ్జన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

# చెట్ల నీడ తగ్గుతోంది.. నగరం వేడెక్కుతోంది

## నగరీకరణతో తగ్గుతున్న పచ్చదనం..
## సంరక్షణకు సమష్టి చర్యలు అవసరం
## సామాజిక విశ్లేషకులు కోహిర్ శ్రీనివాస్




**ఎల్బీనగర్,సెప్టెంబర్ 18,(ప్రజావినికిడి):**
నగరం విస్తరిస్తోంది.. భవనాలు పెరుగుతున్నాయి రహదారులు వెడల్పవుతున్నాయి.. కానీ పచ్చదనం మాత్రం క్రమంగా తగ్గిపోతోంది. ఒకప్పుడు రహదారుల వెంట,కాలనీల్లో విస్తారంగా కనిపించిన పెద్ద చెట్లు ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే దర్శనమిస్తున్నాయి.దీంతో వేసవి కాలంలో ఎండ తీవ్రతను తట్టుకోవడం ప్రజలకు కష్టంగా మారుతోంది.

**అభివృద్ధి పనులతో చెట్లకు ముప్పు**

నగరంలో రహదారుల విస్తరణ, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, భవనాలు, వాణిజ్య సముదాయాల ఏర్పాటుతో చెట్లకు స్థలం తగ్గుతోంది.కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం చెట్లను తొలగించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.మరోవైపు ఖాళీ స్థలాలు కాంక్రీట్ నిర్మాణాలతో నిండిపోవడంతో కొత్త మొక్కలు పెరిగేందుకు కూడా అవకాశం తగ్గుతోంది.

**నీడ లేక.. ఎండలో ప్రయాణం**

ప్రధాన రహదారులు, బస్టాప్‌లు, పాఠశాలలు, మార్కెట్ల పరిసరాల్లో చెట్ల నీడ లేకపోవడంతో పాదచారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేసవిలో ఎండ తీవ్రత పెరిగే సమయంలో రోడ్లపై నడవడం, వాహనాల కోసం వేచి ఉండటం మరింత కష్టంగా మారుతోంది.

**చెట్లు ఉంటే ఎన్నో ప్రయోజనాలు**

చెట్లు మనకు నీడనివ్వడమే కాకుండా గాలి నాణ్యతను మెరుగుపరచడంలో, కార్బన్‌డయాక్సైడ్‌ను గ్రహించడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. పక్షులు, చిన్న జీవులకు ఆవాసాలను అందిస్తాయి. వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు కూడా చెట్లు, పచ్చదనం



దోహదపడతాయి

**మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ ముఖ్యం**

ప్రతి ఏడాది మొక్కలు నాటే కార్యక్రమాలు జరుగుతున్నా, వాటిలో చాలా మొక్కలు నీరు లేక ఎండిపోతున్నాయి.నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయడం,వాటి చుట్టూ రక్షణ ఏర్పాటు చేయడం,పెరిగే వరకు సంరక్షించడం అవసరం.స్థానిక సంస్థలతో పాటు కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు రావాలి.

**అభివృద్ధి.. పర్యావరణం రెండూ అవసరమే**

నగరాభివృద్ధిని ఆపడం పరిష్కారం కాదు. అభివృద్ధి పనులతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. సాధ్యమైన చోట చెట్లను తొలగించకుండా పనులను చేపట్టడం, తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా మరిన్ని మొక్కలు నాటడం,ఉన్న పెద్ద చెట్లను సంరక్షించడం వంటి చర్యలు చేపట్టాలి. ఒక చెట్టు నాటడం భవిష్యత్తుకు పెట్టుబడి..దాన్ని కాపాడటం మన బాధ్యత అనే అవగాహన ప్రతి ఒక్కరిలో పెరగాలి.పచ్చని చెట్లు ఉన్నప్పుడే నగరం ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా ఉంటుంది. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరానికి పచ్చదనమే సహజ రక్షణ కవచం.అని సామాజిక విశ్లేషకులు కోహిర్ శ్రీనివాస్ అన్నారు

# తెలంగాణలో మొదలైన బీసీ రాజ్యాధికార పోరు..

## జియాగూడ టు శంషాబాద్.. హోరెత్తిన తీన్మార్ మల్లన్న 'బీసీ' రాజ్యాధికార యాత్ర..





**రాజేంద్రనగర్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 18,**
బీసీల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' రెండో రోజు విజయవంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం ఈ పాదయాత్ర జియాగూడ నుంచి ప్రారంభమై శంషాబాద్ లో ముగిసింది. జియాగూడ నుంచి మొదలైన ఈ యాత్ర ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు కొనసాగింది. రెండో రోజు పాదయాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నతో కలిసి అడుగులు వేస్తూ,ఆయనకు మద్దతుగా నినాదాలు చేస్తూ యాత్రకు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర పొడవునా రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను మల్లన్న ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం యొక్క ఆవశ్యకతను



వారికి వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాదయాత్రలో భాగంగా రాజేంద్రనగర్ అరాంఘర్ చౌరస్తాలో జిహెచ్ఎంసి కార్మికులు తీన్మార్ మల్లన్నను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ వ్యవస్థల వల్ల తమ శ్రమ దోపిడీకి గురవుతోందని, రాత్రింబగళ్లు కష్టపడుతున్నా పనికి తగిన వేతనం అందడం లేదని మల్లన్న ఎదుట కన్నీరు పెట్టారు. తక్షణమే ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి,తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వం కానీ,ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు. కార్మికుల కష్టాలను విన్న తీన్మార్ మల్లన్న వారి పక్షాన నిలబడుతానని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయించే పూచి తనదని వారికి పూర్తి భరోసా ఇచ్చారు. మీ శ్రమను దోచుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థ రద్దు అయ్యే వరకు మీ తరఫున నేను పోరాడుతాను, మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని మల్లన్న కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే మూడో రోజు ఉదయం 8:00 గంటలకు శంషాబాద్ నుండి బయలుదేరి పాలమాకుల, తిమ్మాపూర్ మీదుగా యాత్ర సాగనుంది. కొత్తూరు, నందిగామ మండల ప్రధాన కూడళ్లలో బహిరంగ కార్నర్ మీటింగ్స్ ఉండనున్నాయి.

# శిష్యుడి విజయమే.. గురువుకు అతిపెద్ద గౌరవం..

## బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్..

కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "ట్రస్మా గ్రేటర్ కుత్బుల్లాపూర్" ఆధ్వర్యంలో శుక్రవారం 125 – గాజులరామారం డివిజన్ పద్మావతి కన్వెన్షన్ లో నిర్వహించిన "గురు సన్మాన్ పురస్కార్ 2026" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 75 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 150 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలను శాలువాతో సత్కరించి మెమోంటోలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల



భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతూ, క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలా కృషి అభినందనీయమని,శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవమని, ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులపై విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత నేటి నుండి రెట్టింపు అయిందన్నారు.
ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు కె.రామేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిగ్రు ఆంజనేయులు గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి గిరిబాబు , అనిల్,కోల వెంకటేష్, టీఆర్ఎస్ఎంఏ జిల్లా ఉపాధ్యక్షులు కైతి శ్రీనివాసరెడ్డి, గడ్డమీది బాలరాజ్, భూపతి రెడ్డి, సిహెచ్. నరసింహులు గౌడ్, ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ , పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


# మహబూబ్ నగర్ పట్టణంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## పార్టీ జెండాను ఆవిష్కరించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..

**మహబూబ్ నగర్ (ప్రజావినికిడి):**
ఉమ్మడి రాష్ట్రంలో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణకు నిజమైన స్వాతంత్రం ఆవిర్భవించిందని బక్కని నరసింహులు అన్నారు. మహబూబ్నగర్ పట్టణంలోని
1వ డివిజన్ అయ్యవారిపల్లి లో తెలుగుదేశం పార్టీ జెండాను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ఎగరవేశారు. అనంతరం రాష్ట్రంలో22ఏ లో ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు, దేవాదాయ శాఖ భూములు, వివిధ ట్రస్టు భూములు, అన్యకరతమవుతున్నాయని ధ్వజమెత్తారు. తెలంగాణస్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అనంతరం ఆంధ్ర పాలకులు నిధులు, నిక్షేపాలు ఎత్తుకుపోయారని గగ్గోలు పెట్టిన కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చి పేద బడుగు బలహీన వర్గాల పొలాలను అన్యక్రాంతం చేశారని రక్షిత కలుద్దారూ,ఆర్ఓఆర్ చట్టం ఈ పొలాలన్నీ కూడా కాలం నెంబర్ 16ను తొలగించడం జరిగిందని,9వ షెడ్యూల్లో ఉన్న 16వ కాస్తు కాలం తొలగించి సర్టిఫికెట్లకు ఆస్కారం లేకుండా
కెసిఆర్ కాస్తు కాలం తొలగించకపోతే బీద ప్రజలకు



భూమి హక్కు చేకూరుతుందని ఒకే ఒక్క దురుద్దేశం మనసులో పెట్టుకొని పెత్తందారులకు మళ్ళీ పొలాలు కట్ట పెట్టాలని తన ఆలోచనకు కార్యరూపం దాల్చిందే ధరణి పోర్టల్.అని ఆయన ధ్వజమెత్తారు.
1973లో సీలింగ్ యాక్ట్ రావడం జరిగింది నేడు ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత తధానంతరం భూభారతి వచ్చినంక సీలింగ్ యాక్ట్ అనేది లేకుండా కనుమరుగు చేశారు.రాష్ట్రంలో మిగులు భూములు ఎన్ని ఉన్నాయి,భూదాన భూములు ఎన్ని ఉన్నాయి,అసైన్డ్ భూముల లెక్క తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదలకు మూడు ఎకరాల చొప్పున భూములు పంచుతానని కనీసంమూడు గంటల పొలం ఇయ్యని వైనం తెలంగాణ రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారన్నారు. సర్కార్ భూములు,భూదాన్ భూములను,సంరక్షిస్తూ పట్టా భూములను నిషేధిత 22ఏ జాబితాలో నుంచి తొలగించి రైతులకు మేలు చేకూర్చాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టా పొలాలను కొన్ని ఇండ్ల స్థలాలుగా మారుస్తూ తెలంగాణలో బంగారు పంటలు పండే పొలాలన్నింటిని కూడా రియల్ ఎస్టేట్ పేరుతో సహజవానుడులను చెరపేడుతూ,
చెట్లు,గుట్టలు,వాగులు కుంటలను,అన్నిటిని చెర పెడుతూ ఫ్లాట్లుగా మలుస్తూ నేడు వర్షాభావ పరిస్థితులకు ఒకరకంగా విఘాతం కలిగిస్తున్న వైనం ఈ రియల్ ఎస్టేట్ వ్యాపార సమస్యలని ఆయన ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకులు బాలప్ప, రాములు యాదవ్,శ్రీనివాసులు, భీమయ్య,చెన్నయ్య,మురళి, పద్మ,నర్సింలు, శ్రీనివాసులు, వెంకటయ్య,పేట యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఐదో రోజు ఘనంగా గణనాథునికి పూజలు.



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఐదో రోజు బీ.కాం విద్యార్థులు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
కళాశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించి, విద్యార్థులు, అధ్యాపకులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భవాని శంకర్ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించి,విద్యార్థులకు జ్ఞానం, ఏకాగ్రత,విజయాన్ని ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు,క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకలను కళాశాలలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కళాశాల డైరెక్టర్ వి.విశ్వనాథ్, మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు సుఖసంతోషాలతో,విజయాలతో నిండాలని గణనాథుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కరుణాకర్,నిజ లింగం,రఘు మరియు అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.




## "ఓ నా సిద్దయ్య" ప్రోమో విడుదల

**శంషాబాద్ (ప్రజావినికిడి): సెప్టెంబర్ 18:**
ఓ నా సిద్దయ్య ప్రత్యేక సాంగ్ ప్రోమోను శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ లో శుక్రవారం ఘనంగా విడుదల చేశారు. ఫోక్ సింగర్ సిద్దు రెడ్డి, కాత్యాయని జగన ముఖ్య పాత్రల్లో రూపొందుతున్న ఈ సాంగ్ భార్యాభర్తల పవిత్రమైన ప్రేమకథ నేపథ్యంలో వస్తున్న ఈ సాంగ్ పోస్టర్ మరియు ప్రోమో లాంచ్ ఈవెంట్‌ను వైభవంగా నిర్వహించారు. కందకట్ల క్రియేషన్స్ బ్యానర్ పై రామ్ అద్నాన్ లిరిక్స్ , డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ ఫోక్ సాంగ్ కు కళ్యాణ్ కీస్ సంగీతం అందించారు. రామ్ అద్నాన్ , శ్రీనిధి ఈ పాటను ఆలపించారు. ప్రోమోలో సిద్ధు రెడ్డి, కాత్యాయని జసనా మధ్య సాగే సరదా సన్నివేశాలు, అరటిగెల, కూరగాయల సంచితో ఉన్న ఫోక్ లుక్ ఆకట్టుకుంటోంది. పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ ప్రేమ కథ ప్రేక్షకులను అలరించేలా ఉంది.ఈ పాట పూర్తి వీడియో త్వరలో సిద్ధు రెడ్డి అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ లో విడుదల కానుంది.




# కేసీఆర్ నాయకత్వానికి జేజేలు

**బీఆర్ఎస్‌లో చేరిన కమ్మదనం ఉపసర్పంచ్ జగన్,వార్డు మెంబర్ మహేష్**

**ఉపసర్పంచ్ జగన్,వార్డు మెంబర్ మహేష్ తో పాటు నాయకులు,కార్యకర్తలు**

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరుక్ నగర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉపసర్పంచ్ జగన్ మరియు మహేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కేసీఆర్ నాయకత్వాన్ని,పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కమ్మదానం గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.పార్టీ లో చేరినవారు మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఆయన అందిస్తున్న ప్రజా చొరవ, అభివృద్ధి పనులకు ఆకర్షితులమై తామంతా బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు.

**బీఆర్ఎస్ పార్టీలోచేరినవారు:-**

ఉపసర్పంచ్ జగన్,వార్డు మెంబర్ పి.మహేష్ నాయకులు కె.యాదయ్య, ఇ.కేశవ్,కె.రమేష్, ఎస్.వంశీ, జె.హరి,ఇ.శివ కుమార్,ఇ.యాదగిరి, కె.నవీన్, టి.అభిషేక్, పి.వర్ధన్,పి.మున్నా,జె.లోకేష్, పి.విజయ్, పి.కుశ,పి.బన్ని, బి.చందు కె.శ్రీశైలం తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కమ్మదనం సర్పంచ్ లత కిరణ్ కుమార్ గౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షులు శివగళ్ల రాజు,నాయకులు రాఘవేందర్ రెడ్డి,శ్రీశైలం,శివగళ్ల వెంకట్,చెన్నయ్య గౌడ్,బాల్ రాజ్,నర్సిములు,శివగాళ్ల నర్సిములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి తెరపైకి బహదూర్ గూడ భూముల వివాదం..

**తమ భూములు ప్రభుత్వ భూములు కావని తమకు న్యాయం చేయాలి..**

**రికార్డులను క్షుణంగా పరిశీలించిన తరువాతే బుల్లెట్ ట్రైన్, బస్ టెర్మినల్ ప్రాజెక్ట్ తీసుకురావాలి..**

**బహుదూర్ గూడ రైతులు..**



**శంషాబాద్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 18,**
బహదూర్ గూడ భూముల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.తమ భూములు ప్రభుత్వ భూములు కావని తమకు న్యాయం చేయాలంటూ రైతులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతులెత్తి దండం పెట్టారు. బహదూర్ గూడ భూములు ప్రభుత్వ భూములు అనడంలో ముఖ్యమంత్రి తప్పు ఏమీలేదని కిందిస్థాయి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి ఆయనతో అలా చెప్పిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు నరసింహ మాట్లాడుతూ,
బహదూర్ గూడ లోని సర్వే నెంబర్ 1 నుండి 101 వరకు భూములన్ని పట్టా భూములేనని రైతులు స్పష్టం చేశారు. రికార్డులను క్షుణంగా పరిశీలించిన తరువాతే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్,బస్ టెర్మినల్,మెట్రో ప్రాజెక్టులను తీసుకురావాలని వారు కోరుతున్నారు. అణిచివేయాలని చూస్తే ఆత్మహత్యలకు సైతం వెనుకాడ భూమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఒక్కసారి అయినా ముఖ్యమంత్రి తమతో నేరుగా చర్చలు జరిపితే తమ బాధను చెప్పుకుంటామని రైతులు వేడుకున్నారు. తమకు న్యాయం జరగకపోతే గతంలో జరిగిన దానికంటే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. శంషాబాద్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, గాంధీభవన్‌లో కూర్చుని పిట్టలదొరల్లా మాటలు మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని కోలన్ ప్రదీప్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు కాకుండా నిజాలు మాట్లాడాలని హితువు పలికారు. బహుదూర్ గూడ భూములు ప్రభుత్వానివా లేక ప్రైవేట్ భూముల అనేది ముందుగా తెలుసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ బీక్ష పెట్టిన సబిత ఇంద్రారెడ్డి పైనే నిందలు మోపడం సరికాదని అయన అన్నారు.కేవలం రైతుల పక్షాన మాట్లాడేందుకు సబితా ఇంద్రారెడ్డి బహుదూర్ గూడ గ్రామానికి వచ్చారని ఆమెకు ఆ భూములతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమెపై అనవసర నిందలు వేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. గతంలో బహదూర్ గూడ భూములకు సర్వే చేయించి కొంతమంది రైతులకు పట్టా పాసుపుస్తకాలు కూడా ఇప్పించారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురి చేయకుండా వాస్తవాలు తెలుసుకొని న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నేత కొనమొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో శంషాబాద్ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల సమయంలో బహదూర్ గూడ భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని లేదంటే తమను రాళ్లతో కొట్టాలని చెప్పిన నాయకులు ఇప్పుడు పార్టీ మారి మాట చెప్పారని ఆయన మండిపడ్డారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా మాట ఇచ్చి పార్టీ మారిన నాయకులకు బహదూర్ గూడ రైతుల దుఃఖం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతులకు సున్నం పెట్టేలా చేస్తే



రేపు మీకు భవిష్యత్తు ఉంటుందా అని నిలదీశారు. ముక్కుపచలారని రైతులు పచ్చని పంటలు పండిస్తూ జీవిస్తుంటే వారిపై రాజకీయం చేయడం తగదని బేశషజాలాలకు పోకండని అన్నారు. మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని, స్థానికంగా ఉండే రెవిన్యూ అధికారులతో రికార్డులను తెప్పించి పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు న్యాయం జరగకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని కొనముల్ల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహదూర్ గూడ రైతులు గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల "గూడు " కోసం పోరాడండి..

## వార్త మల్లేష్ సీనియర్ జర్నలిస్ట్ (9948098162)



**ఎల్బీనగర్ (ప్రజావినికిడి): సెప్టెంబర్ 18:**
వాళ్ళు వేల ఎకరాలు.. వీళ్ళు వందల ఎకరాలు.. వాళ్ళు వేల కోట్లు.. వీళ్ళు వందల కోట్లు..వీళ్ళ గూర్చి వార్తలు రాసి,వేసిన వాళ్ళ "కలం " కార్మికుల కు కనీసం "వంద " గజాల ఇల్లు కూడా ఇవ్వలేక పోయారు. తెలంగాణ వచ్చింది ఎందుకు.? ఎందుకు మూగబోతున్నాయి
జర్నలిస్ట్ ల సంఘాలు. ఇప్పుడు ఐనా నోరు ఇప్పవా.? మీకు విల్లలు, ఫ్లాట్స్ వస్తే సరిపోద్దా.. మమ్ముల్ని ముంగట పెట్టుకొని మీరు యూనియన్ ల పేరు తో ఎంత వెనక ఏసుకున్నారో కూడా ఎవడో ఒకడు రేపు బయట పెడ్తాడు. కర్మ విల్ బ్యాక్.. ఇప్పుడు ఐనా ఐక్యత గా జర్నలిస్ట్ ల "గూడు "కోసం పోరాడండి. వాళ్ళు కబ్జా లు చేసిన.. చేసుకుంటున్న దాంట్లో ఒక 10 శాతం జర్నలిస్ట్ లకి ఇవ్వండి అని కొట్లాడే దమ్ము లేదా జర్నలిస్ట్ యూనియన్ లకి ఇప్పుడు ఐనా నోరు విప్పండి. తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన అభాగ్య జర్నలిస్ట్ ల కోసం నోరు విప్పండి.లేదా రేపటి నుండి ఎవరో ఒకరు మీ ఆస్తుల చిట్టా విప్పుతారు. దయచేసి అడగండి మీకు వేల ఎకరాలు.? మాకు వంద గజాలు ఇవ్వలేరా.? యూనియన్ లు పోరాడాలి ఇది సరైన సమయం

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు

## షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐ సీతారాం

### బొబ్బిలి చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూఖ్‌నగర్‌లోని బొబ్బిలి చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ,పట్టణ సీఐ సీతారాం,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తో కలిసి పరిశీలించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, పారిశుధ్యం,ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎసిపి లక్ష్మీనారాయణ సూచించారు. భక్తులు,గణేష్ ఉత్సవ కమిటీలకు అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య,శ్రీశైలం గౌడ్,చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడ ఫార్మ్ హౌస్ భూమి నాదే..

### కేటీఆర్‌కు ఈ భూమితో ఎలాంటి సంబంధం లేదు.. -ప్రదీప్ రెడ్డి..



**గండిపేట్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 18,** జన్వాడ ఫార్మ్ హౌస్ భూములపై జరుగుతున్న ప్రచారం రాజకీయ పార్టీల నేతలు పరిశీలనకు వస్తారన్న వార్తల నేపథ్యంలో ఫార్మ్ హౌస్ యజమాని ప్రదీప్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఉన్న భూమి నా సొంతం ఈ ఫార్మ్ హౌస్ భూమికి కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం మీడియాకు తెలిపారు. కేటీఆర్,నేను చిన్నప్పటి నుంచి స్నేహితులం మాత్రమేనని తెలిపారు.నా సొంత ప్రాపర్టీ అయిన జన్వాడ ఫార్మ్ హౌస్‌ను కేటీఆర్‌కు లీజ్‌కు ఇచ్చాను అంతే తప్పా ఆయకు నా భూమికి ఏమి సంబంధం లేదన్నారు. ప్రస్తుతం ఈ ఫార్మ్ హౌస్‌ను పరిశీలించేందుకు రాజకీయ పార్టీల నేతలు వస్తారన్న ప్రచారం జరుగుతుండటం ఈ ఫామ్ హౌస్ విషయం చెప్పాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి లేదా సంబంధిత అధికారులకు ఏమైనా అనుమానాలు ఉంటే,నాకు నోటీసులు జారీ చేసి వివరణ కోరవచ్చునన్నారు. ఫార్మ్ హౌస్ భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు లేవన్నారు.ఈ భూములకు లీగల్‌గా క్లియర్ టైటిల్ ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులు ఏవైనా వివరాలు లేదా పత్రాలు కోరితే చట్టపరమైన విధానంలో వాటిని సమర్పించడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. అయితే రాజకీయ పార్టీల నేతలు వచ్చి వ్యక్తిగత ఆస్తిని పరిశీలిస్తామంటూ రాజకీయ వివాదం చేయడం సరికాదన్నారు.

# కొందుర్గు దివ్య శక్తి పేపర్ మిల్ కంపెనీలో పొల్యూషన్ బోర్డ్ అధికారుల తనిఖీ.

### కాలుష్యం వాటర్ ల్యాబ్ టెస్టింగుకు సేకరించిన అధికారులు.





**కొందుర్గు,(ప్రజావినికిడి):** దివ్యశక్తి పేపర్ మిల్ ను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తనిఖీ చేయడం జరిగింది రైతుల పంట పొలాల్లోకి కాలుష్యం వాటర్ రావడంతో పంట పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు సత్తయ్య.. రాములు.. రామచంద్రయ్య లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేయడం జరిగింది.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి శ్రీకాంత్ తన బృందంతో దివ్య శక్తి పేపర్ మిల్ నుంచి విడుదల చేస్తున్న కాలుష్యం నీరును ల్యాబ్ టెస్ట్ కోసం సేకరించడం జరిగింది. కంపెనీ లోపల మొత్తం తనిఖీ నిర్వహించారు టెస్టింగ్ రిపోర్టు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున కంపెనీ ముందు ధర్నా చేసేందుకు వెనకాడ మని పేర్కొన్నారు.రైతులకు ఇకనైనా న్యాయం జరుగుతుందో లేదోచుడాలి.

# ఫరూక్ నగర్ హై స్కూల్లో ఎన్.సి.సి.విద్యార్థులకు టీ.బీ ముక్తభారత్ శిక్షణ

### పాల్గొన్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మిహెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పట్టణంలోని ఫరూక్ నగర్ హైస్కూల్ లో ఎన్.సి.సి.విద్యార్థులకు నిక్షయ్ మిత్ర కార్యక్రమము ద్వారా టీ.బీ ముక్త భారత్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులు, సంస్థలు,యువత, విద్యాసంస్థలు మరియు వివిధ సంస్థలను అవగాహన కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కేంద్ర టీవీ విభాగము తెలియజేసిందని చెప్పారు.టి బి అంటే ఒక అంటూ వ్యాధి అని,ఇదిమైకుబాక్టీరియంబర్క్లోసిస్ బ్యాక్టీరియా వలన వస్తుంది అని,ఈ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని,ఈ వ్యాధి యొక్క లక్షణాలు దీర్ఘకాలం దగ్గు, జ్వరము,రాత్రిపూట చమటలు పట్టడం,బరువు తగ్గడం,ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు చెప్పారు. ముఖ్యంగా రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉన్నప్పుడు ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలని ఇట్టి విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు చెప్పారు.ఎన్.సి. సి.విద్యార్థులు టీవీ అవగాహన ర్యాలీలు నిర్వహించడం, పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం, కుటుంబాలు సమాజంలో టి బి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానితులను సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లేలా ప్రోత్సహించడం, టిబి రోగుల పట్ల వివక్ష చూపకుండా సహకరించాలని చెప్పడం,చికిత్స నువ్వు మధ్యలో ఆపకుండా కొనసాగించేలా ప్రోత్సహించడం,అవసరమైన చోట ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.

టీ.బీ ని దాచకండి- పరీక్ష చేయించుకోండి,చికిత్సను మధ్యలో ఆపకండి -పూర్తిగా తీసుకోండి,టి.బి రోగిని దూరం చేయకండిచేయూతనివ్వండి,మనమంతా కలిసి నిర్మిద్దాం- టీ బీ ముక్తభారత్అని హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్ సి.సి. విద్యార్థులకు జె.శ్రీనివాసులు తెలియజేశారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, టీ.బీ యొక్క చికిత్స గురించి తెలియజేశారు.

టీ.బీ ని ప్రస్తుతము మందులతో సంపూర్తిగా తగ్గించవచ్చని,టీ.బీ యొక్క మందులు వైద్యుల సలహా మేరకు ఏ మందులు,ఎంత మోతాదులో,ఎంత కాలము తీసుకోవాలో తెలుసుకోవాలని చెప్పారు.టీవీకి ఒకటికంటే ఎక్కువ యాంటీ తీపి మందులను కలిపి ఇస్తారు అని,చికిత్సలో ఉపయోగించే మందులు రెఫంపిసిన్,ఐసోనియాసిడ్, పైరజినమైడ్,ఇతంబుటాల్ వంటి మందులు ఉంటాయని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. టీ.బీ వ్యాధికి చికిత్స వారి యొక్క వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలలు,8 నెలలు వరకు మందులు వాడాలని చెప్పారు.కొన్ని టీబీ బ్యాక్టీరియాలు సాధారణ టీబీ మందులకు స్పందించకపోవచ్చు అని,దీనిని డ్రగ్ రెసిస్టెన్స్ టీ.బి అంటారని,ఇలాంటి సందర్భాలలో ప్రత్యేక పరీక్షలు చేసి నిపుణుల పర్యవేక్షణలో వేరే మందులతో చికిత్స అందిస్తారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. చికిత్స తో పాటు పోషకాహారం తీసుకోవాలని మందులను నిర్ణయిత సమయంలో వేసుకోవాలని,మందులు వాడే సమయంలో పొగ త్రాగడం మద్యం వంటి సేవించరాదని, టి.బి వ్యాధిగ్రస్తులు తగ్గేటప్పుడు,తుమ్మేటప్పుడు, నోరు ముక్కుకు కప్పుకోవాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జి శ్రీనివాసులు,టి.బి సూపర్వైజర్ రవికుమార్, స్కూల్ ఎన్,సి.సి.మాస్టర్ విష్ణువర్ధన్,పి.పి యూనిట్ ఆశాలు,ఫరూక్ నగర్ హై స్కూల్ ఎన్,సి.సి. విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి..

**ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు**

**ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు**

**ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం**

**ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిన తిరుపతి జిల్లా**

**ఆమోదం పొందిన ప్రాజెక్టులను 6 నెలల్లో ప్రారంభించాలని సీఎం ఆదేశం**

**అమరావతి: సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత అభివృద్ధిపై ఫోకస్**

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం**

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.



10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:**

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కడప జిల్లా రూ.950 కోట్ల పెట్టుబడి 90 ఉద్యోగాలు.
2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల జిల్లా రూ.168.56 కోట్లు 600 ఉద్యోగాలు.
3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ= టెర్రావాంట్ జీఎ) శ్రీ సత్యసాయి జిల్లా రూ.3,078 కోట్లు 1,300 ఉద్యోగాలు.
4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు రూ.980 కోట్లు 250 ఉద్యోగాలు.
5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ విశాఖపట్నం రూ.100 కోట్లు 2,400 ఉద్యోగాలు.
6.డెలాయిట్ విశాఖపట్నం రూ.43.75 కోట్లు 2,500 ఉద్యోగాలు.
7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.9 కోట్లు 45 ఉద్యోగాలు.
8.వెరిడాటా హెల్త్ ఇంక్. అమరావతి రూ.4.5 కోట్లు 50 ఉద్యోగాలు.
9.క్వాన్‌ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.5 కోట్లు 30 ఉద్యోగాలు.
10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.35 కోట్లు 175 ఉద్యోగాలు.
11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.167 కోట్లు 126 ఉద్యోగాలు.
12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.100 కోట్లు 110 ఉద్యోగాలు.
13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.62 కోట్లు 300 ఉద్యోగాలు.
14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ మచిలీపట్నం రూ.8,000 కోట్లు 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).
15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పల్నాడు రూ.3,000 కోట్లు 2,000 ఉద్యోగాలు.
16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. శ్రీసిటీ, తిరుపతి రూ.150 కోట్లు 80 ఉద్యోగాలు.
17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కుప్పం, చిత్తూరు రూ.215 కోట్లు 2,560 ఉద్యోగాలు.
18. దాల్మియా సిమెంట్ కడప రూ.395.23 కోట్లు.
19. అగర్వాల్ ఫౌండ్రీస్ నెల్లూరు రూ.549 కోట్లు 245 ఉద్యోగాలు.
20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నెల్లూరు రూ.222.63 కోట్లు 300 ఉద్యోగాలు.
21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనంతపురం రూ.254.06 కోట్లు 350 ఉద్యోగాలు.
22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూరు రూ.1,388.14 కోట్లు 1,000 ఉద్యోగాలు.
23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ సిటీ, సత్యవేడు రూ.211.70 కోట్లు 30 ఉద్యోగాలు.
24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ నెల్లూరు

# అమ్మా, నాన్నా,పెద్దమ్మ, పెద్దనాన్న,

# నేను మీ ముద్దుల బిడ్డ వర్ణికను

## అన్నయ్యలు అక్కలు నేను మీ చిన్న చెల్లిని

అమ్మ నాన్న నేను ఎక్కడకి వెళ్లలేదు నా మనసు మీతోనే ఉండిపోయింది మీ ఒడిలో గడిపిన ప్రతి క్షణం నా చిరు ప్రాయంలో మరచిపోలేని మధుర క్షణాల జ్ఞాపకం
మీరు నాకు అందించిన ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మరచిపోలేను.
నేను మీకు దూరమైన నా జ్ఞాపకాలు మీ హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటాయి.
నా కోసం మీరు కన్నీరు పెట్టుకోకండిడ ధైర్యంగా ఉండండి.
మీరు సంతోషంగా ఉండటమే నాకు మీరు ఇచ్చే నిజమైన నివాళి.
అన్నయ్య
అమ్మా నాన్నలను జాగ్రత్తగా చూసుకోండి నేను లేను అనే లోటు వారికి మరింత బాధ కలిగించకుండా, వారికి తోడుగా నిలబడండి
నాపై ఉన్న ప్రేమను, అనురాగాన్ని అమ్మానాన్నలపై చూపిస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకోండి
అక్కలారాడ అన్నయ్యలారాడ
పెద్దమ్మలారాడ పెద్దనాన్నలారాడఇన్ని రోజులు
మీ అందరి ప్రేమను పొందడం నా అదృష్టం. కానీ ఇప్పుడు నాకు అంత అదృష్టం లేదు మీ నుంచి దేవుడు నన్ను తొందరగా తీసుకెళ్లినాడు మీతో నేను సరదాగా ఉండటం దేవుడికి నచ్చలేదే మీతో గడిపిన ప్రతి క్షణం నా జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.
అమ్మాడ నాన్నాడ
మీరు నా గురించి దిగులు చెందకండి.




మన ఇంట్లో నా జ్ఞాపకాలు, మనం కలిసి గడిపిన క్షణాలు ఎప్పటికీ మీతోనే ఉంటాయి.
మీ బిడ్డగా మీ ప్రేమను పొందడం నా అదృష్టం కానీ దేవుడు నన్ను మీ నుంచి ఇంత తొందరగా తీసుకెళ్లి పోతాడు అనుకోలేదు నా శ్వాస ఆగిపోయే ముందు కూడా అమ్మ నాన్న అని తనులుచున్న మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.
మీ జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచిపోయే మీ బిడ్డకు
ప్రేమతో కన్నీటి వీడ్కోలు. మీ ముద్దుల కూతురు వర్ణిక

**-శ్వేతయాదవ్ రిపోర్టర్**

# నౌకల ఢీ: పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్

**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**




అరేబియా సముద్రంలోని అంతర్జాతీయ జలాల్లో భారత, పాకిస్థాన్ యుద్ధ నౌకలు ఢీకొన్నాయన్న వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు సంబంధించి పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత్ పూర్తిగా కొట్టిపారేసింది. అసలు తప్పంతా పాకిస్థాన్‌దేనని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.ఈ అంశంపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో భారత నౌక రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిందన్న ఆరోపణలు అసంబద్ధమని, నిరాధారమని పేర్కొన్నారు. ఈ ఘటనపై పాకిస్థాన్ హైకమిషనర్‌ను భారత్ వివరణ కోరగా, వారు ఊహించినట్లుగానే ఎదురుదాడికి దిగి ఆ నిందను భారత్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ పూర్తిగా తోసిపుచ్చుతోందని ఆయన తెలిపారు. ప్రమాదకర విన్యాసాలు చేస్తూ, సముద్రంలో ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన అంతర్జాతీయ నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని భారత్ ఆరోపించింది. అంతేకాకుండా, సముద్ర జలాల్లో ప్రమాదాల నివారణకు సంబంధించి 1991లో భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని కూడా పాక్ అతిక్రమించిందని వివరించింది.

ఈ ఘటనలో చిక్కుకున్న భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతాకు ఎటువంటి తీవ్ర నష్టం జరగలేదని, ప్రస్తుతం అది సముద్రంలో తన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే భారత్‌పై ఇలాంటి ఆరోపణలు చేస్తోందని భారత్ స్పష్టం చేసింది.

# శిశు ఆహార ఉత్పత్తుల వివాదం..
## నెస్లే ఇండియాకు చిక్కులు


**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

ప్రముఖ ఎఫ్ఎంసీజీ దిగ్గజం నెస్లే ఇండియాకు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) గట్టి షాక్ ఇచ్చింది. శిశువులకు సంబంధించిన ఆహార ఉత్పత్తుల విషయంలో నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను నెస్లే ఇండియాపై చట్టపరమైన చర్యలను ప్రారంభించింది.నాన్ ఎక్సెలియా ప్రో స్టేజ్ 1, లాక్టోజెన్ ప్రో 1 వంటి శిశు ఆహార ఉత్పత్తులకు సంబంధించి నెస్లే ఇండియా ఆన్‌లైన్ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రచార సామగ్రిని ఉంచినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించింది. 'నాన్ ఎక్సెలియా ప్రోలో 5 అమైనోలు, వే ప్రోటీన్ ఉన్నాయి', 'లాక్టోజెన్ ప్రోలో సులభంగా జీర్ణమయ్యే వే ప్రోటీన్ ఉంది' వంటి క్లెయిమ్‌లతో ప్రచారం చేయడంపై ఎఫ్ఎస్ఎస్ఏఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ రెగ్యులేషన్స్ 2020తో పాటు 1992 నాటి చట్టం ప్రకారం, శిశు ఆహార ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించే ఇటువంటి ప్రకటనలు పూర్తిగా నిషిద్ధం.దీంతో పాటు, నెస్లే ఫార్ములా ఉత్పత్తుల్లో బయోటిన్ స్థాయిలు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని కూడా ఎఫ్ఎస్ఎస్ఏఐ తన తనిఖీల్లో కనుగొంది. ఈ ఉల్లంఘనలపై కంపెనీ నుంచి వివరణ కోరగా, సంస్థ సమర్పించిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో ఎఫ్ఎస్-ఎస్ఏఐ మూడు వేర్వేరు అడ్జుడికేషన్ కేసులు నమోదు చేసింది.

ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో నెస్లే ఇండియా షేర్లు సుమారు 2 శాతం వరకు నష్టపోయి, రూ. 1,345 వద్ద ట్రేడ్ అయ్యాయి. శిశు పోషకాహార ఉత్పత్తులకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించడంలో కంపెనీ విఫలమైందని ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పష్టం చేసింది.

# జెన్-జీ ఆధ్యాత్మికత వైపు చూస్తోంది
## : మోహన్ భగవత్

**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**



ధర్మం అనేది కేవలం వృద్ధాప్యానికి పరిమితమైన అంశం కాదని, మనిషి పుట్టినప్పటి నుంచి చివరి వరకు అది మార్గనిర్దేశం చేస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్వహించిన 'యువ ధర్మ సంసద్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. భగవద్గీత, రామాయణం వంటి పవిత్ర గ్రంథాలను కేవలం పదవీ విరమణ తర్వాత చదవాలని చాలామంది భావిస్తారని, అయితే ఆ అభిప్రాయం ఏమాత్రం సరైనది కాదని ఆయన స్పష్టం చేశారు. జీవితంలోని ప్రతి అడుగు ధర్మానుసారమే సాగాలని సూచించారు.నేటి తరం యువత (జెన్-జీ) ధర్మం, ఆధ్యాత్మిక అంశాలు, భజనల పట్ల ఆసక్తి కనబరచడం సంతోషకరమని భగవత్ అన్నారు. "అన్నీ నేనే చేస్తున్నాను" అనే అహంకారం కేవలం భ్రమకే దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. ధర్మాన్ని నిష్పక్షపాతంగా అర్థం చేసుకోవాలంటే, ముందుగా మనసులో ఉన్న పాత అపోహలను, ముందస్తు అభిప్రాయాలను పక్కన పెట్టాలని కోరారు.తన ఆలోచనలను ఇతరులపై రుద్దడం తన ఉద్దేశం కాదని, ఈ జ్ఞానం సృష్టి ఆరంభం నుంచే ఉందని ఆయన వివరించారు. సృష్టి ఆది నుంచి అంతం వరకు ధర్మమే శాశ్వతమని, వ్యక్తిగత జీవితంలో పుట్టుక నుంచి మరణం వరకు సర్వ సుఖాలకు ధర్మమే మూలమని మోహన్ భగవత్ పునరుద్ఘాటించారు.

# సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్ కీలక ప్రకటన

**హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**



తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, మీడియా సమావేశంలో తన తదుపరి నిర్ణయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, "ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే అన్ని విషయాలు తేల్చుకుంటాం. నాకు ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. అనేక పోరాటాల ద్వారానే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజల మద్దతుతో పోరాడి విజయం సాధిస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. న్యాయపోరాటం కంటే రాజకీయంగానే దీనిని ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు.గతంలో స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని పక్కనపెట్టిన హైకోర్టు, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, నాగేందర్ మాత్రం తన పోరాటాన్ని ప్రజాక్షేత్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు.

# సోలార్ స్టార్టప్‌లో గూగుల్, బిల్ గేట్స్ పెట్టుబడి..

**రోబోలతో ఫామ్‌ల నిర్మాణం!**

**రోబోలతో సోలార్ ఫామ్స్ నిర్మించే స్టార్టప్‌లో భారీ పెట్టుబడులు**

**గూగుల్, బిల్ గేట్స్ ఫండ్‌తో పాటు 31.8 మిలియన్ డాలర్ల నిధులు**

**కొత్త టెక్నాలజీతో రెట్టింపు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**

**ఈ ఏడాదే 100 మెగావాట్ల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రణాళిక**

**డేటా సెంటర్లు, ఏఐ అవసరాలకు పెరుగుతున్న సోలార్ డిమాండ్**



**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

సౌర విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న ఒక స్టార్టప్‌పై టెక్ దిగ్గజాలు పెట్టుబడుల వర్షం కురిపించాయి. రోబోల సహాయంతో అత్యంత వేగంగా సోలార్ ఫామ్‌లను నిర్మించే కాలిఫోర్నియాకు చెందిన 'ప్లాంటెడ్' అనే స్టార్టప్ తాజాగా 31.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 265 కోట్లు) నిధులను సమీకరించింది. ఈ పెట్టుబడులు పెట్టిన వారిలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు చెందిన 'బ్రేక్‌త్రూ ఎనర్జీ వెంచర్స్' వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉండటం గమనార్హం.సాధారణంగా సోలార్ ఫామ్‌లను నిర్మించాలంటే భూమిని చదును చేయడం అత్యంత ఖర్చుతో కూడిన, నెమ్మదిగా సాగే ప్రక్రియ. అయితే, ప్లాంటెడ్ సంస్థ రోబోలను ఉపయోగించి ఎగుడుదిగుడుగా ఉన్న సహజసిద్ధమైన భూభాగాల్లో కూడా సులభంగా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తోంది. ప్రతి ప్యానెల్‌కు రోబోలు విడివిడిగా స్తంభాలను అమరుస్తాయి, తద్వారా భూమిని చదును చేయాల్సిన అవసరం ఉండదు. ఈ వినూత్న విధానం ద్వారా తక్కువ విస్తీర్ణంలోనే రెట్టింపు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, నిర్మాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని కంపెనీ వెల్లడించింది.గత ఏడాది 10 మెగావాట్ల ప్రాజెక్టులను పూర్తి చేసిన ఈ సంస్థ, ఈ ఏడాది 100 మెగావాట్ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే దాదాపు 20 గిగావాట్లకు పైగా ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇటీవలే ఒక డేటా సెంటర్ కోసం కేవలం 10 నెలల కాలంలోనే 28 మెగావాట్ల ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసింది. తాజాగా సమీకరించిన నిధులతో తమ రోబోల సంఖ్యను పెంచుకోవడంతో పాటు, 'సేజ్' అనే తర్వాతి తరం రోబోను ఈ ఏడాదిలోనే లాంచ్ చేయాలని ప్లాంటెడ్ యోచిస్తోంది. డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, వేగవంతమైన సౌర విద్యుత్ ఉత్పత్తికి డిమాండ్ పెరగడంతో ఇటువంటి సాంకేతికతలకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది.

# ఆంక్షలు అమెరికాకు వర్తించవా మరి?

## రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేస్తున్న అగ్రరాజ్యం!

**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలు విధించేలా అమెరికా కొత్త చట్టానికి మార్గం సుగమం చేసింది. 'లిండ్సే ఓ.గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్-2026'కు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. దీంతో రష్యా ఇంధనం కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు దక్కనుంది. అయితే ఇది ఆటోమేటిక్‌గా అమలయ్యే టారిఫ్ కాదు. ట్రంప్ ఆ అధికారాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది.



ఇదే సమయంలో రష్యా నుంచి వచ్చే అణు ఇంధనంపై మాత్రం అమెరికా పూర్తిగా తలుపులు మూయలేదు. ముఖ్యంగా రష్యా నుంచి లభించే తక్కువ సాంద్రత యురేనియం (హాలూ) విషయంలో పరిమిత మినహాయింపులు కొనసాగుతున్నాయి. అమెరికా అణు విద్యుత్ రంగానికి రష్యా ఇంధన సరఫరా ఇప్పటికీ కీలకంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం.

2024లో అమెరికా రష్యన్ యురేనియం దిగుమతులపై ఆంక్షలు విధించింది. అయితే దేశీయ అణు రియాక్టర్లకు ప్రత్యామ్నాయం దొరకని పరిస్థితుల్లో లేదా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే దిగుమతులకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంచింది. ఈ మినహాయింపులు 2028 జనవరి 1 వరకు మాత్రమే కొనసాగుతాయి.

అమెరికా అణు రంగానికి రష్యా యురేనియం ఎంత ముఖ్యమో తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2025లో అమెరికా పౌర అణు విద్యుత్ రియాక్టర్ల నిర్వాహకులు కొనుగోలు చేసిన ఎన్‌రిచ్‌మెంట్ సేవల్లో రష్యా వాటా 26 శాతంగా ఉంది. అమెరికా వాటా 23 శాతం కాగా.. ఫ్రాన్స్ 18 శాతం, బ్రిటన్ 14 శాతం, నెదర్లాండ్స్ 8 శాతం అందించాయి.

అందుకే రష్యాతో అణు ఇంధన సంబంధాలను ఒక్కసారిగా తెంచుకోవడం అమెరికాకు అంత సులభం కాదు. ఒకవైపు రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెంచుతూనే.. మరోవైపు తమ అణు విద్యుత్ వ్యవస్థకు ఇంధన కొరత రాకుండా అమెరికా ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తోంది.ఇదే సమయంలో భారత్‌పై మాత్రం రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో ఒత్తిడి పెరుగుతోంది. కొత్త చట్టం కింద ట్రంప్ 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి అలాంటి కొత్త 100 శాతం సుంకం భారత్‌పై విధించలేదు.

# కేసీఆర్ భూముల లెక్కలు విప్పి ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పొంగులేటి?

**హైదరాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**




తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి.. గులాబీ బాస్ కేసీఆర్ భూములపై సాగుతున్న చర్చను కొత్త దిశలోకి తీసుకెళ్లేలా చేశారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కుటుంబానికి భారీ ఎత్తున భూములు ఉన్నాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. వెల్లడించిన వివరాలు సంచలనంగా మారిన వేళ.. దానికి కౌంటర్ గా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలిసిందే. అయితే.. కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా పొంగులేటి తాజా వ్యాఖ్యలు ఉన్నాయి. 1954లోనే తమకు వందల ఎకరాల భూములు ఉన్నట్లుగా కేటీఆర్ చెప్పటం.. చింతమడకలో రెండు ఎకరాల్లో ఇల్లు ఉండేదన్న ఆయన.. ఎగువ మానేరులో కోల్పోయిన భూములకు వచ్చిన పరిహారంతోనే తమ తాత భూమి కొన్నారని చెప్పటం వరకు బాగానే ఉన్నా.. అలా అయితే 2004 వరకు ఒక్క ఎకరం భూమి కేసీఆర్ అండ్ కోకు లేదంటూ పొంగులేటి చెప్పిన మాట ఇప్పుడు సంచలనంగా మారింది.తానేదో నోటికి వచ్చినట్లుగా వ్యాఖ్యలు చేయటం లేదని.. 2004లో జరిగిన కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్ లో కేసీఆర్ తనకున్న భూముల వివరాల విషయానికి.. సున్నా భూములు అని పేర్కొన్నారు కదా? మరి.. దానికి ఏమంటారు? అన్నట్లుగా వేసిన ప్రశ్న ఇప్పుడు గులాబీ తోటను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పరిస్థితి. అంతేకాదు.. సున్నా ఎకరాల నుంచి వందల ఎకరాల భూములు ఎలా సాధ్యమైంది? అన్న సూటిప్రశ్న ఇప్పుడు కొత్త ప్రశ్నలకు కారణమవుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పదేళ్ల పాలనలో కేసీఆర్ భూములు భారీగా పెరిగాయని.. 2004 నాటి ఆయన ఎన్నికల అఫిడవిట్ ఆ విషయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పొంగులేటి.. "పుట్టకతోనే కేసీఆర్ కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్.. 2004 ఎన్నికల అఫిడవిట్ లో వాటిని ఎందుకు చూపలేదు? అంటే.. ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారా? ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.అంతేకాదు.. కేసీఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తుల లెక్కలతో పాటు.. 2009 ఎన్నికల వేళ కేటీఆర్ ఎన్నికల అఫిడవిట్ లోని అంశాల్ని ప్రశ్నిస్తూ.. ఆయన్ను ఇరుకున పడేలా చేశారు పొంగులేటి. "కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో 24 మండలాల్లో.. 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి మొత్తం ఎలా వచ్చింది? ఎక్కడి నుంచి వచ్చింది? ఇదే విషయాన్ని సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రశ్నించారు. కేటీఆర్.. ఆయన భార్య.. పిల్లల పేరుతో ఎర్రవల్లి.. జన్వాడ.. మర్కూక్.. వెంకటాపూర్ పరిధిలో 123.19 ఎకరాలు ఉంది. 2009 ఎన్నికల వేళ కేటీఆర్ ఇచ్చిన అఫిడవిట్ లో రంగారెడ్డి జిల్లా శామీర్ పేట మండలం దేవరయాంజల్ సర్వే నంబరు 437లో ఎకరం వ్యవసాయ భూమి మాత్రమే ఉంది" అంటూ కేటీఆర్ లెక్కల్ని విప్పారు పొంగులేటి.

# వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీని స్కామ్‌గా మార్చారు
## : 'జెన్ జీ' ఇంటరాక్షన్‌లో బుద్దా వెంకన్న



**విజయవాడ సెప్టెంబర్ 18 (ప్రజావినికిడి):**

విజయవాడలోని గాంధీజీ మహిళా కళాశాలలో నిర్వహించిన 'జెన్ జీ - ఇంటరాక్షన్' కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న పాల్గొని విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ, ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లపై విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, గ్రూప్స్ నియామకాలతో సహా ఉద్యోగాల భర్తీని ఒక స్కామ్‌లా మార్చేసి బ్యాక్ డోర్ పద్ధతిలో తమ అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాల వల్ల లక్షలాది మంది ప్రతిభావంతులైన నిరుద్యోగులు నష్టపోయారని, కూటమి ప్రభుత్వం వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని, భవిష్యత్తులో ప్రశ్నాపత్రాల లీకేజీలకు తావులేకుండా అత్యంత పారదర్శకమైన, ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన వ్యవస్థను రూపుదిద్దుతున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా, అభ్యర్థులకు సరిపడా సమయం కల్పిస్తూ సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారని కొనియాడారు.



## పాక్ ఆటగాళ్లతో కరచాలనం.. కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ ఆటగాళ్లతో కలిసి భారత క్రికెటర్లు కరచాలనం చేయడం లేదు. ఆ దేశానికి చెందిన ప్రతినిధుల చేతుల మీదుగా ట్రోఫీలు కూడా తీసుకోలేదు. గత రెండు ఆసియా కప్పుల్లో ఇలాగే జరిగింది. ఈ క్రమంలో భారత్ - పాక్ జట్ల అంశంపై భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు.'పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయొద్దని భారత ప్రభుత్వం నిర్ణయిస్తే.. టీం ఇండియా క్రికెటర్లకు మరో అవకాశం లేనట్లే. ప్రభుత్వం ఏది చెబితే దానినే పాటించాలి" అని కపిల్ స్పష్టం చేశారు. మహిళల ఆసియా కప్ భారత్ గెలిచిన తర్వాత ట్రోఫీ ఇచ్చేందుకు పాక్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వచ్చారు. కానీ, భారత్ మాత్రం అతడి నుంచి తీసుకొనేందుకు విముఖత ప్రదర్శించింది.

# ఆడుదామా ఆసియా!

### 45 దేశాల నుంచి 11 వేల మంది అథ్లెట్లు సై
### 2026 ఆసియా క్రీడలు నేటి నుంచి




నగోయా (జపాన్) : అతిపెద్ద క్రీడా సంగ్రామానికి రంగం సిద్ధమైంది. ఒలింపిక్స్ కంటే ఎక్కువ మంది క్రీడాకారులు పోటీపడే ఆసియా క్రీడలు నేటి నుంచి ఆరంభం కానున్నాయి. 20వ ఆసియా గేమ్స్‌కు జపాన్‌లోని నగోయా నగరం ముస్తామైంది. నేడు ఆరంభ వేడుకలతో ఆసియా క్రీడలు షురూ కానుండగా.. 45 దేశాల నుంచి 43 క్రీడాంశాల్లో సుమారు 11 వేల మంది క్రీడాకారులు పోటీపడనున్నారు. టీమ్ ఇండియా జంబో బృందంతో నగోయ నగరంలోకి కాలుమోపింది. 501 మంది క్రీడాకారులు భారత్ తరఫున ఆసియా క్రీడల్లో పతక వేట సాగించనున్నారు. 2022 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో భారత్ రికార్డు 106 పతకాలు సాధించింది. 2026 నగోయ ఆసియా గేమ్స్‌లో ఆ రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో టీమ్ ఇండియా జపాన్‌లో అడుగుపెట్టింది.**ఆ రెండింటిపైనే ఆశలు!** అథ్లెటిక్స్, షూటింగ్ విభాగాల్లో భారత్ ఎక్కువగా పతకాలు ఆశిస్తోంది. స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గాయంతో దూరమైనా.. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పతక రేసులో దండిగానే నిలిచారు. తజిందర్‌పాల్ సింగ్ తూర్, మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), గుల్వీర్ సింగ్ (డిస్టెన్స్ రన్), రోహిత్ యాదవ్ (జావెలిన్), తేజస్విన్ శంకర్ (డెకాథ్లాన్), యర్రాజి జ్యోతి (100 మీటర్ల హర్డిల్స్), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్) పసిడిపై కన్నేశారు. షూటింగ్‌లో మను భాకర్, తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నారు. 30 మంది షూటర్లు పలు విభాగాల్లో పతకాలపై గురి పెట్టారు. క్రికెట్, హాకీతో పాటు బ్యాడ్మింటన్‌లోనూ పతక అంచనాలు భారీగా ఉన్నాయి. పి.వి సింధు, సాత్విక్-చిరాగ్ జోడీలు మెడల్స్‌పై గురి పెట్టారు. బాక్సింగ్, ఆర్చరీ, కబడ్డీల్లోనూ భారత్ పసడి పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. నేడు ఆసియా క్రీడల ఆరంభ వేడుకల్లో భారత పతాకధారులుగా ఒలింపిక్స్ స్టార్ మను భాకర్, అథ్లెట్ తజిందర్ సింగ్ పాల్‌లు వ్యవహరించనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు పలోమా మిజుహో స్టేడియంలో ఓపెనింగ్ సెర్మానీ షురూ కానుంది.

# సెమీస్‌లో భారత్




### - జపాన్‌పై 8 వికెట్లతో గెలుపు

నిస్సిన్ (జపాన్) : ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మెరుగైన ర్యాంక్‌తో నేరుగా క్వార్టర్‌ఫైనల్లో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆతిథ్య జపాన్‌ను చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 58 పరుగుల లక్ష్యాన్ని మరో 90 బంతులు ఉండగానే 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఛేదనలో ఓపెనర్ షెఫాలీ వర్మ (40 నాటౌట్, 15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) దంచికొట్టింది. కమిలిని (0), భార్తి (6) నిరాశపరిచారు. రిచా ఘోష్ (12 నాటౌట్, 6 బంతుల్లో 2 ఫోర్లు) ఆకట్టుకుంది. 5 ఓవర్లలో 2 వికెట్లకు 59 పరుగుల చేసిన భారత్ ఆడుతూ పాడుతూ సెమీస్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం శ్రీ చరణి (4/10), షెఫాలీ వర్మ (2/13) మాయ చేశారు. జపాన్ తరఫున ఓపెనర్లు అయాక (25), హరుణ (10) మాత్రమే రెండెంకల స్కోర్లు సాధించారు.



## జపాన్‌పై విజయం.. సెమీస్‌కి చేరిన భారత్

ఆసియా గేమ్స్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కి దూసుకెళ్లింది. పసికూన జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అలవోకగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 రన్స్‌కే ఆలౌట్ అయింది. జపాన్ బ్యాటర్లలో ఓపెనర్ అయకా కటో (25) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో ఓపెనర్ హరున ఇవాసాకి (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించడం గమనార్హం. తెలుగు అమ్మాయి శ్రీ చరణి (4/10) అద్భుత ప్రదర్శన చేసింది. షఫాలీ 2, శ్రేయాంకా పాటిల్, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు.ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ కేవలం 5 ఓవర్లలోనే ఛేధించింది. కమలిని డకౌట్ కాగా, భారతి (6) నిరాశ పరిచింది. స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ (40) రాణించింది. రిచా ఘోష్ (12 నాటౌట్) ఆటను ముగించింది. ఇక సెమీస్‌లో బంగ్లాదేశ్‌తో టీం ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ ఆదివారం జరగనుంది. మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 160/4 స్కోరు చేయగా.. మలేషియా 74 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆదివారం మరో సెమీస్‌లో పాకిస్థాన్‌తో శ్రీలంక తలపడనుంది.



## జాతీయ పోటీలకు హైదరాబాదీ రైడర్లు

**హైదరాబాద్**ఈక్వెస్ట్రియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఎఫ్ఐ) జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలకు హైదరాబాద్ పోలో రైడర్లు అర్హత సాధించారు. జాతీయ క్వాలిఫయర్ పోటీల్లో చిల్డన్-1 జంపింగ్ షోలో (90సెమీ) ఆమర్ షానవాజ్ మహ్మద్, ఐజా మిర్, లెహక్ మెహతా, మిర్ నజాముద్దీన్ ఆజామ్, సంయుక్తలు సత్తా చాటారు.


# టీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాల్సిందే

### • ప్రెసిడెంట్, సెక్రటరీలతో అల్లీపురం వెంకటేశ్వర్



**ముంబయి:** తొమ్మిది దశాబ్దాలుగా సమాన అవకాశాలు, కనీస మౌలిక సదుపాయాలు లేక అత్యంత దారుణంగా నిరాధారణకు గురైన గ్రామీణ తెలంగాణ క్రికెట్ కు ప్రత్యేక క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటుతోనే న్యాయం చేకూరుతుందని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బీసీసీఐ వార్షిక సర్వ సభ్య సమావేశం సందర్భంగా ముంబయిలోని ప్రధాన కార్యాలయంలో బోర్డు అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవాజిత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాలను కలిసిన అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ గుర్తింపు అంశంపై బీసీసీఐ ఏజీఎం లో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. టీసీఏకు గుర్తింపు అందించి, ప్రతిభావంతులైన తెలంగాణ క్రికెటర్లు దేశవాళీ, తద్వారా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

# ‘జాంబీ రెడ్డి 2’లో ఉపేంద్ర.. అదిరిపోయే లుక్ విడుదల!




హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ‘జాంబీ రెడ్డి 2 నెక్ట్స్ లెవెల్’ నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. కన్నడ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా అతడి ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ పోస్టర్ ప్రస్తుతం అభిమానులను ఆకట్టుకుంటోంది.

ఉపేంద్ర ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. పోస్టర్‌లో అతడు ఇంతకుముందెన్నడూ చూడని రీతిలో వైల్డ్, ఫియర్స్ లుక్‌లో కనిపించాడు. భారీ చెట్టు కొమ్మకు తలకిందులుగా వేలాడుతూ.. చేతిలో పొడవాటి ఆయుధం పట్టుకున్న అతడి లుక్ ఆసక్తి రేపుతోంది.రఫ్ లుక్, పొడవాటి జుట్టు, తీక్షణమైన చూపుతో ఉపేంద్ర పాత్రకు మిస్టరీ టచ్ ఇచ్చారు. డార్క్ కాస్ట్యూమ్, గిరిజన తరహా డిజైన్లు ఆ పాత్రను మరింత విభిన్నంగా చూపిస్తున్నాయి. దట్టమైన అడవి, మండుతున్న కాగడాలు, మిస్టరీగా కనిపించే ఆకారాలతో పోస్టర్‌కు ఫాంటసీ–యాక్షన్ వాతావరణం తీసుకొచ్చారు. ‘రెడీ టు టర్న్ ది వరల్డ్ అప్‌సైడ్ డౌన్’ అనే ట్యాగ్‌లైన్ పోస్టర్‌కు మరింత హైప్ తీసుకొచ్చింది.ఈ చిత్రంతో బాలీవుడ్ నటి షానయా కపూర్ తెలుగులోకి ఎంట్రీ ఇస్తోంది. ‘జాంబీ రెడ్డి’ సృష్టికర్త ప్రశాంత్ వర్మ సీక్వెల్‌కు క్రియేటర్‌గా వ్యవహరిస్తుండగా.. సుపర్ణ్ ఎస్. వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు.‘జాంబీ రెడ్డి 2 నెక్ట్స్ లెవెల్ – డెడ్ ఆర్ అలైవ్’ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, నేపాలీ, జపనీస్ భాషల్లో విడుదల కానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.



# మగవాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండు.. శ్రుతి హాసన్

“మగవాళ్లకు కూడా నెలసరి (పీరియడ్స్) వస్తే ఎంత బాగుండు! కనీసం అప్పుడైనా మా కాంట్రాక్టులలో అధికారికంగా ‘పీరియడ్స్ సెలవులు‘ అని రాసేవారేమో“ అంటూ ప్రముఖ నటి శ్రుతి హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. మహిళలు ముఖ్యంగా సినీ రంగంలో పనిచేసే వారు పీరియడ్స్ సమయంలో ఎదుర్కొనే శారీరక, మానసిక ఇబ్బందుల గురించి ఆమె బహిరంగంగా మాట్లాడారు. నటి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న ఓ పాడ్‌కాస్ట్‌లో శ్రుతి ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తాను పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) అనే ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నానని, దీనివల్ల పీరియడ్స్ సమయంలో తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటానని ఆమె వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో షూటింగ్ సెట్‌లో ఈ నొప్పి గురించి ఎవరితోనూ చెప్పుకోలేకపోయానని గుర్తుచేసుకున్నారు. ఒకవైపు ఈ అంశంపై మాట్లాడటం నిషిద్ధం అని భావించడం, మరోవైపు ఇబ్బందిగా ఉండటంతో మౌనంగా భరించేదాన్నని తెలిపారు. “కొన్ని రోజులు నేను చాలా నీరసంగా కనిపించేదాన్ని. నా ఎనర్జీ లెవెల్స్ పడిపోయేవి. కానీ, దర్శకులు గానీ, ఇతరులు గానీ నాలో ఆ మార్పును గమనించినా అసలు కారణం వారికి తెలిసేది కాదు“ అని శ్రుతి వివరించారు.

అయితే, ఓ సంఘటన తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసిందని శ్రుతి తెలిపారు. తన సహనటుడికి మోకాలికి సర్జరీ అయినప్పుడు, షూటింగ్ సిబ్బంది మొత్తం అతనికి అనుకూలంగా ఏర్పాట్లు చేసి, చాలా జాగ్రత్తగా చూసుకున్నారని చెప్పారు. అది చూశాక, తన ఆరోగ్య సమస్య గురించి కూడా ధైర్యంగా మాట్లాడాలని నిర్ణయించుకున్నానని అన్నారు.

ఆ తర్వాత మొదటిసారి ఓ దర్శకుడికి తన ఆరోగ్య పరిస్థితిని వివరించానని, ఆయనకు కూడా కూతురు ఉండటంతో తన బాధను వెంటనే అర్థం చేసుకున్నారని శ్రుతి గుర్తుచేసుకున్నారు. “ఆయన సానుకూల స్పందనతో మా మధ్య సంభాషణ తీరే మారిపోయింది. సెట్‌లో వాతావరణం మరింత స్నేహపూర్వకంగా మారింది. ఆ తర్వాత నుంచి నా ఇబ్బందిని ధైర్యంగా చెప్పగలుగుతున్నాను“ అని ఆమె పేర్కొన్నారు.

శ్రుతి వ్యాఖ్యలకు సోహా అలీ ఖాన్ కూడా మద్దతు తెలిపారు. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే, ఎవరు ఎక్కువ బ్లీడ్ అయ్యారు, ఎవరి ట్యాంపూన్ సైజు పెద్దది అనే విషయాల్లో వారు పోటీ పడేవారేమోనని సరదాగా వ్యాఖ్యానించారు.

ఇక శ్రుతి సినిమాల విషయానికొస్తే, గతేడాది రజినీకాంత్‌తో కలిసి నటించిన ‘కూలీ‘ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.518 కోట్లు వసూలు చేసినా మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇటీవల ‘పెద్ది‘ చిత్రంలో ఓ పాటలో ఆమె కనిపించారు. ప్రస్తుతం ఆమె విజయ్ సేతుపతితో కలిసి తమిళంలో ‘ట్రైన్‘, దుల్కర్ సల్మాన్‌తో తెలుగులో ‘ఆకాశంలో ఒక తార‘ చిత్రాల్లో నటిస్తున్నారు.




# సత్యదేవ్ రూట్ మళ్లీ మారింది!

టాలీవుడ్ లో కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రతీసారి ఎట్రాక్ట్ చేసే నటుల్లో సత్యదేవ్ ఒకరు. కమర్షియల్ సక్సెస్ ల కంటే విభిన్నమైన పాత్రలకే ప్రాధాన్యం ఇచ్చే ఈ వెర్సటైల్ యాక్టర్, లేటెస్ట్ మూవీ ‘సమవర్తి‘తో మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నాడు. రీసెంట్ గా చేతిలో విల్లు, మండుతున్న బాణంతో ఉన్న కొత్త పోస్టర్ వదిలి సెప్టెంబర్ 19న టీజర్ రాబోతున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. అడవి నేపథ్యం, జంతువులు, ఆయుధాలతో డిజైన్ చేసిన ఈ సరికొత్త లుక్ సోషల్ మీడియాలో బాగానే హైలెట్ అవుతోంది.

రీసెంట్ గా వచ్చిన రావు బహదూర్ లో సత్యదేవ్ కనిపించిన తీరుకు, ఇప్పుడు సమవర్తిలో కనిపిస్తున్న విధానానికి అసలు పోలికే లేదు. ఆ చిత్రంలో వయసు మళ్లిన పాత్ర కోసం ప్రోస్తెటిక్ మేకప్ వేసుకుని కనిపించగా, కేవలం రెండు నెలల వ్యవధిలోనే పూర్తిగా రస్టిక్ యాక్షన్ అవతారంలోకి మారిపోయాడు. సినిమా సినిమాకూ పాత్రల ఎంపికలో ఆయన చూపిస్తున్న ఈ వైవిధ్యమే సత్యదేవ్ కు స్పెషల్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. నిజానికి సత్యదేవ్ కెరీర్ గ్రాఫ్ చూస్తే ఎప్పుడూ ఒకే రూట్ లో వెళ్లలేదు. బ్లఫ్ మాస్టర్, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య, గాడ్సే నుంచి మొన్నటి జీబ్రా వరకు కథ మారిన ప్రతిసారీ తనను తాను కొత్తగా ప్రజెంట్ చేసుకుంటూ వచ్చాడు. కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, సేఫ్ జోన్ లోకి వెళ్లి రొటీన్ సినిమాలు చేయకుండా ప్రతిసారీ ఏదో ఒక కొత్త ప్రయోగాన్ని నమ్ముకోవడమే అతని బలం.

# కత్రినా కైఫ్‌పై ట్రోలింగ్..

## మద్దతుగా నిలిచిన నటి సోనారికా

బాలీవుడ్ ప్రముఖ నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం బరువు పెరిగారంటూ సోషల్ మీడియా వేదికగా సాగుతున్న విమర్శలు, ట్రోలింగ్‌పై టాలీవుడ్, బాలీవుడ్ నటి సోనారికా భడోరియా తీవ్రస్థాయిలో స్పందించారు. మాతృత్వం పొందిన మహిళల శరీరంలో వచ్చే సహజ సిద్ధమైన మార్పులను ప్రశ్నించడం, వారి రూపాన్ని బట్టి విమర్శించడం అత్యంత విచారకరమని పేర్కొంటూ కత్రినాకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల్లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

బిడ్డకు జన్మనివ్వడం అనేది అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, ఆ సమయంలో మహిళ శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుందని సోనారికా గుర్తుచేశారు. ఒక నటిగా సమాజంలో ఎంతటి గుర్తింపు ఉన్నప్పటికీ, ఆమె ప్రసవం తర్వాత ఎలా కనిపిస్తోంది లేదా ఎంత బరువు పెరిగింది అనే దానికంటే ఒక బిడ్డకు జన్మనివ్వడానికి ఆమె పడిన శ్రమను, గడిపిన నిద్రలేని రాత్రులను అర్థం చేసుకోవడం ముఖ్యమని చెప్పారు. మాతృత్వం కోసం సర్వస్వం త్యాగం చేయాలని కోరుకునే ఈ ప్రపంచం, ప్రసవానంతరం మహిళ శరీరం మారకూడదని ఆశించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

ఈ తరహా ట్రోలింగ్ వల్ల ప్రసవానంతరం మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని, నెటిజన్లు కాస్త సున్నితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ‘జాదుగాడు’, ‘స్పీడున్నోడు’, ‘ఈడోరకం–ఆడోరకం’ వంటి తెలుగు చిత్రాలతో గుర్తింపు పొందిన సోనారికా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



# సీఎం విజయ్‌పై నాని ప్రశంసలు..

## ‘పాన్ ఇండియా’ ట్యాగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు



నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ‘ది ప్యారడైజ్’ ప్రచారంలో భాగంగా చెన్నైలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ రాజకీయ ప్రయాణంపై స్పందించిన నాని... విజయ్‌కి ప్రజల్లో ఉన్నది కేవలం స్టార్‌డమ్ మాత్రమే కాదని, దశాబ్ద కాలంగా ఆయన సంపాదించుకున్న ప్రజల నమ్మకమని కొనియాడారు. తమిళనాడు ప్రజలు విజయ్‌ను తమ ఇంటి సభ్యుడిగా భావిస్తారని, శాసనసభలో ఆయన మాట్లాడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చూశానని, అవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఆయన పరిపాలన ఇలాగే కొనసాగాలని, ప్రజల నమ్మకం నిజం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఇదే సమావేశంలో ‘పాన్ ఇండియా’ బిరుదుపై నాని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక హిందీ సినిమా ఘనవిజయం సాధిస్తే దానిని సాధారణంగా ‘హిందీ సినిమా’ అని మాత్రమే పిలుస్తారని, అదే దక్షిణాది సినిమాలు విజయం సాధిస్తే మాత్రం ‘పాన్ ఇండియా సినిమా’ అనే ప్రత్యేక లేబుల్ వేయడం తనకు నచ్చదని స్పష్టం చేశారు. తన చిత్రాలను కూడా అలా పిలవద్దని ఆయన ఆకాంక్షించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన ‘ది ప్యారడైజ్’ సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఫ్యాన్స్ అత్యుత్సాహంతో సల్మాన్ ఉక్కిరిబిక్కిరి..

గణపతి దర్శనం కోసం రాజకీయ నాయకుడు ఆశిష్ షెలార్ ఇంటికి వెళ్లిన బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు అభిమానుల నుంచి భారీ స్వాగతం ఎదురైంది. అయితే వారి అత్యుత్సాహం ఆయనను ఓ దశలో కొంత ఇబ్బంది పెట్టింది. బుధవారం రాత్రి వేడుకలు ముగించుకుని బయటకు వచ్చిన సల్మాన్‌ను చూసేందుకు అభిమానులు, ఫొటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. దీంతో అతడు కారు వరకు వెళ్లడం కష్టంగా మారింది.నుదుటిన తిలకం, క్యాజువల్ దుస్తుల్లో కనిపించిన సల్మాన్.. జనాన్ని పక్కకు జరగాలని కోరాడు. ఓ దశలో చేతులు జోడించి తనకు దారి ఇవ్వాలని అభిమానులను అభ్యర్థించాడు. భద్రతా సిబ్బంది కూడా జనాన్ని అదుపు చేస్తూ అతడిని కారు వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు.ఈ సమయంలో ఓ చిన్నారి సల్మాన్‌తో కరచాలనం చేసేందుకు అతడి వద్దకు వచ్చింది. సెక్యూరిటీ సిబ్బంది జనాన్ని నియంత్రించే క్రమంలో చిన్నారికి ఇబ్బంది కలగకుండా సల్మాన్ జాగ్రత్త తీసుకున్నాడు. చిన్నారితో కరచాలనం చేసిన తర్వాత అతడిని జనసందోహం నుంచి మెల్లగా పక్కకు తీసుకెళ్లి, అనంతరం తన కారులో బయలుదేరాడు.ఇంతకుముందు సల్మాన్ తన సోదరుడు సోహైల్ ఖాన్ ఇంట్లో జరిగిన గణపతి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నాడు. అక్కడ హారతిలో పాల్గొన్న సమయంలో అతడు అపసవ్య దిశలో హారతి ఇవ్వడంతో సోదరి అర్పితా ఖాన్ శర్మ సరిచేసింది.ప్రస్తుతం సల్మాన్ ‘బిగ్‌బాస్ 20’ సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాడు. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న యాక్షన్ థ్రిల్లర్‌లో నయనతారతో కలిసి తొలిసారి నటించనున్నాడు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ‘ఎస్‌వీసీ63’ పేరుతో తెరకెక్కుతోంది. 2027 ఈద్‌కు విడుదల కానుంది. ‘మాతృభూమి’లోనూ సల్మాన్ కనిపించనున్నాడు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613